క్లుప్తంగా

రక్తదానం



రక్తదానం చేస్తున్న దాతలు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంకులో గురువారం గద్దెరాగడికి చెందిన ఆకనపల్లి సురేశ్ స్వామి తన మిత్రులతో కలిసి రక్తదానం చేశారు. తన వివాహ దినోత్సవం సందర్భంగా పది మంది స్నేహితులతో కలిసి రక్తదానం చేశాడు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ వి. మధుసూదన్ రెడ్డి, రెడ్‌క్రాస్ కోశాధికారి సత్యపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం



కల్యాణం జరిపిస్తున్న పూజారులు

జన్నారం: మండలంలోని కలమడుగు గ్రామంలో శ్రీలక్ష్మీనర్సింహ స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భాజభజంత్రీలతో పచ్చని పారక తెచ్చి, సాంప్రదాయం ప్రకారం గ్రామపెద్దల సమక్షంలో కల్యాణం జరిపించారు. గ్రా మంలోని మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

పెద్దయ్య ఆలయం వద్ద భక్తుల సందడి

దండేపల్లి: మండల కేంద్రానికి సుమారు 10కిలో మీటర్ల దూరంలో దట్టమైన అడవి ప్రాంతంతోని పెద్దయ్య ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. జిల్లాతో పాటు కరీంనగర్, జగిత్యాల తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పెద్దయ్య దేవుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో పెద్ద ఆలయం వద్ద భక్తుల రద్దీ కనిపించింది.

ఉపాధి పనుల పరిశీలన



మాట్లాడుతున్న ఏపీవో, నోడల్ అధికారి

వేమనపల్లి: మండలంలోని గొర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంతంలో కొనసాగుతన్న ఉపా ధిహామీ పనులను ఏపీవో సత్యప్రసాద్, నోడల్ అధికారి సురేష్ గురువారం పరిశీలించారు. మస్టర్లను తనిఖీ చేశారు. కూలీలకు తగు సూచనలు చేశారు. అనంతరం దస్నాపూర్ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ వన నర్సరీని పరిశీలించి మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన వివరాలను వివరించారు. ఈసీ మధుకర్, ఎఫ్ఏలు రాజలింగు, వెంకాగౌడ్‌లు ఉన్నారు.

మహిళల భద్రతపై అవగాహన



మాట్లాడుతున్న షీ టీమ్ ఎస్సై హైమా

మంచిర్యాలక్రైం: మహిళల భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్సై హైమా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనందిని నృత్యాలయంలో షీ టీమ్ పోలీసులు మహిళలకు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ‘మీ భద్రతే మా లక్ష్యం’ అనే నినాదంతో అభయ (మై ఆటో సేఫ్) అనే మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కానిస్టేబుళ్లు సతీష్, శ్రవణ్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, నృత్యాలయ నిర్వాహకురాలు కల్పన ఉన్నారు.

వెల్డర్లకు అవకాశం కల్పించాలి

శ్రీరాంపూర్: సింగరేణిలో ఐటీఐ చేసిన వారికి వెల్డర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని ఐటిఐ వెల్డర్ అభ్యర్థులు కోరారు. ఈ మేరకు అభ్యర్థులు గురువారం జీఎం సంజీవరెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. సింగరేణిలో చాలామంది నిరుద్యోగులు ఐటిఐలో వెల్డర్ కోర్స్ చేసి ఉన్నారన్నారు. ఇటీవల కంపెనీ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఈ ఉద్యోగాలు లేవన్నారు. మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

మందమర్రిరూరల్: మందమర్రి మండలంలోని ఆదిల్‌పేట్ గ్రామానికి చెందిన లింగంపల్లి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ఫ్రెండ్స్ సేవాదల్ ఆధ్వర్యంలో గురువారం బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. పోగుచేసిన రూ.10వేల నగదుతో పాటు 50కిలోల బియ్యం, వంట సరుకులు అందజేశారు.

ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం



జన్నారం: మాట్లాడుతున్న రేంజ్ అధికారి



కోటపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న ఫారెస్టు అధికారులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గఢ్‌పూర్ గ్రామ పంచాయతీ అటవీశాఖ పాత మంచిర్యాల అటవీ సెక్షన్ పరిధిలోని ఎంసీసీ దుర్గాదేవి ఆలయ పరిసరాల్లో గురువారం పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో లక్సెట్టిపేట రేంజ్ పరిధిలోని ఎఫ్ఎస్‌వోలు అతావుల్లా, అహ్మద్, విజయ్, ఎఫ్‌బీవోలు ఉషారాణి, వై.తిరుపతి, ఆర్.సంతోశ్, ఎస్.రత్నసింధు, ఎస్.కవిత, ఎం.శ్రీను, రాజ్‌కుమార్, స్వామి పాల్గొన్నారు.

అడవుల సంరక్షణతోనే..

కోటపల్లి: అడవుల సంరక్షణతోనే జీవుల మనుగడ సాధ్యమని కోటపల్లి ఎఫ్ఆర్‌వో రవి అన్నారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా కోటపల్లి మండల కేంద్రంలో, లింగన్నపేటలో విద్యార్థులతో కలిసి అడవుల ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అడవుల, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై పెయింటింగ్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఫారెస్టు రేంజర్ రవి మాట్లాడుతూ అటవీ సంపదతోనే జీవ మనుగడ సాధ్యమని తెలిపారు. అటవీ జంతువులను సంరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని సూచించారు. గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న వనసంపదపై గ్రామస్తులు బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో లావణ్య, సెక్షన్ అధికారి రాములు, రాందాస్, బీట్‌ఆఫీసర్ సాగర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

చెన్నూర్‌రూరల్: ప్రపంచ అటవి దినోత్సవం సందర్భంగా చెన్నూర్ డివిజన్ చెన్నూర్ రేంజ్ పరిధిలోని కిష్టంపేట గ్రామ సమీపంలోని అంబేద్కర్ ఎకో పార్కులో గురువారం వివిధ పాఠశాలల విద్యార్థులకు అడవులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఎఫ్ఆర్‌వో శివకుమార్, డివిజన్ ఎండీవో రమేష్, ఎఫ్ఎస్‌వో జావిద్, ఎఫ్‌బివో రాజేందర్ ఉన్నారు.

అడవులతోనే మానవ మనుగడ

జన్నారం: అడవులతోనే మానవ మనుగడని జన్నారం, ఇందన్‌పల్లి రేంజ్ అధికారులు లక్ష్మీనారాయణ, హఫీజోద్దీన్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాయ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం టీడీసీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అడవుల రక్షణ అందరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు ప్రమోద్‌కుమార్, తిరుపతి, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులున్నారు.

గాంధారి వనంలో..

రామకృష్ణాపూర్: అడవుల రక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సంతోష్ అన్నారు. బొక్కలగుట్టలోని గాంధారివనంలో విద్యార్థులకు అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు విజయలక్ష్మి, రేవతి, బీట్ ఆఫీసర్లు రజిత, రమేష్ , ఎఫ్ఆర్‌వో నగావత్ స్వామి, ఎఫ్ఎస్ఓ అహ్మద్‌అలీ, ఎఫ్‌బీఓలు రత్నసింధు, తిరుపతి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం..

కాసిపేట: ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందామని మంచిర్యాల జిల్లా అటవీశాఖ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. కాసిపేట, తాండూర్ మండలాల సరిహద్దులోని బుగ్గ ఆలయం, అటవి ప్రాంతంలో ప్లాస్టిక్ చెత్తను అటవీశాఖ ఆధ్వర్యంలో తొలగించారు. ఎఫ్‌డీవో మాట్లాడుతు ప్లాస్టిక్‌తో పర్యావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం అని ప్రతిజ్ఞ చేయించారు. బెల్లంపల్లి రేంజ్ అధికారి సుభాష్, డెప్యూటీ రేంజ్ అధికారులు తిరుపతి, ప్రవీణ్ నాయక్, శ్రీనివాస్ ఉన్నారు.

వేమనపల్లి: మండలంలోని నీల్వాయి అటవీ రేంజ్ అధికారి ఇక్బాల్‌హుస్సేన్, డీఆర్‌వో నందిని ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారులు మాట్లాడారు. అలాగే సిబ్బందితో కలిసి నీల్వాయి అటవీ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రుమంలో ఎఫ్ఎస్‌వోలు రాములు, వెంకటి, స్వరూప, స్వామి, మధుకర్ ఉన్నారు.

ఉపయోగాలు అనేకం

భీమారం: అడవులతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అటవీశాఖ సెక్షన్ అధికారి అల్తాఫ్ అన్నారు. మండలంలోని బూర్గుపల్లి పరిధిలోని అడవిలో గుడ్ మార్నింగ్ పాఠశాల విద్యార్థులకు అడవుల్లో ఉండే వివిధ రకాల చెట్లపై అవగాహన కల్పించారు. గొల్లవాగు ప్రాజెక్టును సందర్శించారు. ఇందులో బీట్ అధికారి సంధ్య ఉన్నారు.

బాధ్యతగా తీసుకోవాలి..

బెల్లంపల్లిరూరల్: అటవీ సంరక్షణ బాధ్యతని బెల్లంపల్లి అటవీ డివిజినల్ అధికారి (ఎఫ్‌డీవో) విజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని బెల్లంపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలం కన్నాల పంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో, అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించారు. బెల్లంపల్లి అటవీ రేంజ్ అధికారి సుభాష్, డిప్యూటీ రేంజ్ అధికారులు తిరుపతి, ప్రవీణ్‌నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

జైపూర్: అభయారణ్యంలో తిరుగుతూ అడవులు, జంతువులు అడవుల ప్రాముఖ్యతను విద్యార్థులు అధ్యయనం చేశారు. చెన్నూర్ ఫారెస్టు డివిజన్ ఆధ్వర్యంలో చెన్నూర్‌కు చెందిన మహాత్మ జ్యోతిబాపులే గురుకుల విద్యార్థులు శివ్వారం మొసళ్ల అభయారణ్యాన్ని సందర్శించారు. మొసళ్ల మడుగు చరిత్ర, ఇక్కడి జంతుశిలజాలం, చెట్ల పెంపకం ద్వారా కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. చెన్నూర్ ఫారెస్టు డివిజనల్ అధికారి రమేశ్, రేంజర్ శివకుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాశ్‌రావు, ఎఫ్ఎస్‌వోలు చంద్రమోహన్, బాలకృష్ణ, ఎఫ్‌బీవోలు శ్రీకాంత్, సౌజన్య పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మందమర్రిలో అటవీశాఖ ఆధ్వర్యంలో స్థానిక తవక్కల్ పాఠశాల విద్యార్థులకు అడవుల ప్రాధాన్యత అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సంతోష్, ఫారెస్టెట్ బీట్ అధికారి రజిత, పాఠశాల కరస్పాండెంట్ అజీజ్, ప్రిన్సిపల్ గోపన్ ఉన్నారు.



మంచిర్యాలరూరల్(హాజీపూర్)లో..



చెన్నూర్‌రూరల్: విద్యార్థికి బహుమతి ఇస్తున్న ఎఫ్ఆర్వో



రామకృష్ణాపూర్: పాల్గొన్న విద్యార్థులు, అటవీ సిబ్బంది



భీమారం: గొల్లవాగు ప్రాజెక్ట్ వద్ద..



కాసిపేట: కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు



వేమనపల్లి: ప్లాస్టిక్‌ను ఏరివేస్తున్న అటవీ సిబ్బంది



జైపూర్: శివ్వారం మొసళ్ల అభయార్యంలో..



బెల్లంపల్లిరూరల్: మాట్లాడుతున్న విజయ్‌కుమార్



మందమర్రిరూరల్: గెలుపొందిన విద్యార్థులు..

నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అన్యాయం



మాట్లాడుతున్న గుమ్ముల శ్రీనివాస్

పాతమంచిర్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో బీసీలకు అన్యాయం జరిగిందని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జన్మభూమి నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 56శాతం జనాభా ఉన్న బీసీలకు 50శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల డిమాండ్లను పక్కనపెట్టి బీసీలకు 13 చైర్మన్లు మాత్రమే ఇచ్చిందని, 7శాతం ఉన్న అగ్రవర్ణాలకు 17 చైర్మన్‌లు ఇచ్చిందన్నారు. బీసీలపై వివక్ష చూపించడం సరికాదన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్‌లు లేవు కనీసం నామినెటెడ్ పదవుల్లోనైనా న్యాయం జరుగుతుందని ఆశిస్తే బీసీల ఆశలు నిరాశైందన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు జైపాల్‌సింగ్, అంకం సతీష్, శ్రీనివాస్, కొంతం రాజు, శేఖర్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు ఇస్తున్న గని మేనేజర్, నాయకులు

కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట–2 గని సీనియర్ మైనింగ్ సర్దార్ మచ్చ రమేశ్ గని ప్రమాదంలో గాయపడి గోదావరిఖని ఏరియా ఆస్పత్రిలో 15 రోజులు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా వారికి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా, స్పెషల్ ఎక్స్‌గ్రేషియా బెనిఫిట్ చెక్కులు గని మేనేజర్ లక్ష్మీనారాయణ, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ గురువారం అందించారు. ఎక్స్‌గ్రేషియా రూ.90 వేలు, స్పెషల్ ఎక్స్‌గ్రేషియా రూ.15 లక్షల చెక్కులు అందించినట్లు తె లిపారు. పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, సంక్షేమాధికారి భార్గవ్, సర్వే ఆఫీసర్ ప్రకాష్ ఉన్నారు.

ప్రతిపక్షంలో ఉండి సూచనలు చేయండి

జైపూర్: బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తమ నోరు అదుపులో పెట్టుకోవాలని, ప్రతిపక్షంలో ఉండి సూచనలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఫయాజ్‌తో కలిసి మాట్లాడారు. నాయకులు మంతెన లక్ష్మణ్, శీలం వెంకటేష్, అంబల్ల సంపత్‌రెడ్డి, రమేశ్, జైనోద్దీన్ పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



నెన్నెల పోలింగ్ కేంద్రం వద్ద ఏసీపీ రవి కుమార్



మొర్రిగూడలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీవో



దండేపల్లి: వసతులు పరిశీలిస్తున్న తహసీల్దార్

నెన్నెల: మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన నెన్నెల, కుశ్నపల్లి పోలింగ్ కేంద్రాలను బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ అబ్జలోద్దీన్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నియామవళిని ఖచ్చితంగా అమలు చేసేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల చుట్టు పక్క గ్రామాలను పరిశీలించి భద్రతను కట్టుదిట్టం చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంట్ ఫర్నిచర్, నీటి వసతి , వృద్ధులు, దివ్యాంగుల కోసం ర్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట నెన్నెల పాఠశాల హెచ్ఎం ప్రకాష్‌రావు ఉన్నారు.

జన్నారం మండలంలో..

జన్నారం: మండలంలోని మొర్రిగూడ, మురిమడుగు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఎంపీవో, సెక్టోరల్ అధికారి రమేశ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలను, పరిసరాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, ర్యాంపుల సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ఎంపీవో తెలిపారు.

దండేపల్లి మండలంలో..

దండేపల్లి: మండలంలోని పెద్దపేట, లక్ష్మీకాంతపూర్, బిక్కనగూడ, గుడిరేవు, అల్లీపూర్, నాగసముద్రం, మాకులపేట, లింగాపూర్ పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సంధ్యారాణి గురువారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులను పరిశీలించారు. ఆమె వెంట ఆర్ఐ భూమన్న ఉన్నారు.

వాహనాల తనిఖీ

కాసిపేట: కాసిపేట పోలిస్‌స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై చోప్పరిపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద గురువారం సాయంత్రం కాసిపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో రూ.60వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాయపట్నంకు చెందిన గటికె అంజి ఆధారాలు లేకుండా నగదు తరలిస్తుండడంతో పట్టుకుని ఎస్ఎస్‌టీ టీంకు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైన వ్యక్తులు ఆధారాలు లేకుండా రూ.50వేలకు పైగా నగదును తరలిస్తే ఆధారాలు చూపాలన్నారు. డీటీ మాణిక్‌రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

ఘనంగా పోచమ్మ తల్లి వార్షికోత్సవం



పోచమ్మ బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

జన్నారం: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పోచమ్మ ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ అధ్వర్యంలో గ్రామంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. డబ్బు వాయిద్యాలతో, పోతరాజుల నృత్యాల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించారు.

వడగండ్లతో దెబ్బతిన్న పంటల పరిశీలన



తిమ్మాపూర్‌లో పంటను పరిశీలిస్తున్న ఏవో



పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి కల్పన

జన్నారం: మండలంలోని వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటను గురువారం ఏవో సంగీత, సిబ్బంది పరిశీలించారు. మొక్కజొన్న, వరి పంటల నష్టాన్ని అంచనా వేశారు. పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసుకున్నారు. జన్నారం మండలంలోని తిమ్మాపూర్, రాంపూర్, తపాలపూర్, చింతగూడ, కవ్వాల్, కొత్తపేట గ్రామాల్లో మొత్తం 11 ఎకరాల్లో వరి, 76 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం జరిగిందని, వివరాలను ఉన్నత అధికారులకు పంపుతామని ఏవో సంగీత తెలిపారు.

పంటల పరిశీలన..

దండేపల్లి: మండలంలో బుధవారం కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను జిల్లా వ్యవసాయ అధికారి కల్పన గురువారం పరిశీలించారు. పంట నష్టం వివరాలకు సంబంధించిన నివేదికలు తయారు చేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వాటిని ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి గొర్ల అంజిత్‌కుమార్, ఏఈవోలు శరణ్య, తిరుపతి ఉన్నారు.

డీసీసీ కార్యదర్శిగా కళావతి



నియామక పత్రం అందిస్తున్న సురేఖ, ప్రేంసాగర్

నస్పూర్: జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగా పట్టణ పరిధిలోని సంఘం మల్లయ్యపల్లెకు చెందిన పనాస కళావతి నియామకం అయ్యారు. గురువారం మంచిర్యాలలోని ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో కళావతికి డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ డీసీసీ కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

హర్షం

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట మెయిన్ గేట్ పక్కనే నిర్మించిన మున్సిపల్ షెట్టర్‌లో నిరుపయోగంగా ఉన్న రూమ్‌ను వాకర్స్ సౌకర్యార్థం రీడింగ్ రూంగా అంగీకరించినందుకు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షు డు వెంకటయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.